**నేటి కందం- నేటికి అందం**

భారతమును దర్శించిన
ధీరుడు ఫిన్లాండు స్టబ్బు దివ్యాత్ముండై
ప్రేరణనిడు మన సీమకు
నీరాజనముల నొసంగె నేటి దినమునన్ !!

(ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ గారు భారత సందర్శనకు వచ్చి మనతో ఎన్నో కీలక ఒప్పందాలు చేసుకుని భారత దేశాభివృద్ధికి నీరాజనాలు అర్పించారు.)

-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

ప్రగతి ప్రజా పాలన
పరుగులకు శ్రీకారం
మరోసారి ప్రజలతో
మమేకం మమకారం
ప్రభుత్వం సమస్యల
పరిష్కారానికన్నా మిన్న
ప్రచారానికిస్తే విలువ
ఫలితాలు గుండుసున్న

చురక

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ శనివారం 7-3-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:166 పేజీలు:6 వెల: రూ.1/-


## ప్రజాపాలన-ప్రగతికి సరికొత్త బాట-99 రోజుల కార్యాచరణతో సత్ఫలితాలు సాధించాలి

### -రెవెన్యూ-అటవీ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
### -ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




ఖమ్మం, మార్చి 6 (నేటినిజం ప్రతినిధి) : ప్రజలకు మేలైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. -సాంకేతిక లోపాలు సరిదిద్ది.. బాధ్యతను నిర్ధారించాలిమున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో గతంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణాల్లో చోటుచేసుకున్న లోపాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని ప్రాంతాల్లో సరైన లెవల్స్ లేకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రత్యేకంగా సమావేశమై, ఎక్కడైతే నీరు ఆగుతుందో ఆ ప్రాంతాలను గుర్తించి తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. అవసరమైతే లోపభూయిష్టమైన నిర్మాణాలను తొలగించి, కొత్తగా నిర్మించాలని సూచించారు. ఏ అధికారి హయాంలో ఈ పొరపాట్లు జరిగాయో రికార్డుల్లో నమోదు చేసి, వారిని బాధ్యులను చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్లకు స్పష్టం చేశారు. -అటవీ,రెవెన్యూ సరిహద్దు వివాదాలకు ముగింపుఉమ్మడి జిల్లాలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న అటవీ మరియు రెవెన్యూ భూముల వివాదాలను పరిష్కరించేందుకు ఈ 99 రోజుల ప్రణాళికను వేదికగా చేసుకోవాలని మంత్రి సూచించారు. కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లెందు, వైరా వంటి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. కలెక్టర్లు, డి.ఎఫ్.ఓలు మరియు రెవెన్యూ యంత్రాంగం ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, సరిహద్దులను ఖరారు చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా నూటికి నూరు శాతం పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.- ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ.. నిధుల వినియోగంకొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, మేయర్లు, చైర్మన్లకు పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు ఈ నెల 12న ఉమ్మడి జిల్లా స్థాయిలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. అనుభవజ్ఞులైన అధికారులతో ఈ శిక్షణ ఇప్పించడం ద్వారా, గ్రామాల్లో నిధుల వినియోగంపై వారికి స్పష్టత వస్తుందన్నారు. ముఖ్యంగా గత రెండేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న పంచాయతీ నిధులు ఇప్పుడు విడుదలవుతున్నాయని, వాటిని గ్రామాభివృద్ధికి పారదర్శక పద్ధతిలో ఖర్చు చేసేలా విలేజ్ సెక్రటరీలతో కలిసి పని చేయాలని సూచించారు. -సాగు పద్ధతుల్లో మార్పు.. రైతుల్లో చైతన్యంవ్యవసాయ రంగంలో రైతులు విచక్షణారహితంగా వాడుతున్న ఎరువులు, పురుగుమందుల ప్రభావం భూసారంపై పడుతోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రైతుకూ భూసార పరీక్షలు, పంట మార్పిడి విధానంపై అవగాహన కల్పించాలన్నారు. అధికారులే నేరుగా రైతుల వద్దకు వెళ్లి ఆధునిక సాంకేతికతను వివరించాలని, అవసరమైతే ఇతర ప్రాంతాల్లోని ఆదర్శ సాగు పద్ధతులను పరిశీలించేందుకు ప్రభుత్వ ఖర్చుతో రైతులకు క్షేత్ర పర్యటనలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. -పార్టీలకు అతీతంగా ప్రజా సేవఎన్నికల సమయంలో రాజకీయాలు ఉన్నా, గెలిచిన తర్వాత ప్రజాప్రతినిధులందరూ ప్రజల కోసమే పని చేయాలని మంత్రి ఉద్ఘాటించారు. ఈ అభివృద్ధి ప్రణాళికలో అధికార, ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అధికారులు మరింత శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## గత ఎన్నికల్లో మాటలు, మూటలతో గెలవలేదు: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 6:చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.

గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం వంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.

ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు.

## సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ



హైదరాబాద్, మార్చి 6: అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఇవాళ(శుక్రవారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు.

2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఫ్లై ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ ఫ్లై ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగు తోందని చెప్పుకొచ్చారు. ఈ ఫ్లై ఓవర్ 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తి స్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

ఈ విషయాన్ని అప్పటి సీఎం కె. చంద్రశేఖరరావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అనేకసార్లు తెలియజేశానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మంత్రులకు స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా అనేకసార్లు తెలియజేశారని అన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర సంబంధిత అధికారుల దృష్టికి తాను కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి అనేకసార్లు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసినప్పటికీ, ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదని చెప్పుకొచ్చారు. భూసేకరణకు సంబంధించిన భూమికి రూ. 2.54 కోట్ల పరిహారం లబ్ధిదారులకు ప్రభుత్వం చెల్లించినప్పటికీ మధ్య దళారులు అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపించి, సర్వీసు రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత జీహెచ్ఎంసీ, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకొని సర్వీస్ రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించటానికి సహకరించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు.

## ఇరాన్ యుద్ధంతో నిలిచిపోయిన భారత ఎగుమతులు..

## బాస్మతి బియ్యం, అరటి ఎగుమతులపై ఎఫెక్ట్

హైదరాబాద్, మార్చి 6:ఇరాన్ యుద్ధం ప్రభావం ప్రపంచంపై చాలానే ఉంది. ముఖ్యంగా ఇండియాపై దీని ప్రభావాన్ని కాదనలేం. చమురు విషయంలో దేశానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు మాత్రం నిలిచిపోయాయి. ముఖ్యంగా ఇండియాలో పండే బాస్మతి బియ్యం ఎగుమతి ఆగిపోయింది. రవాణా జరిగే హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు, పలు నౌకలు నిలిచిపోవడం వల్ల బాస్మతి బియ్యాన్ని ఎగుమతి చేయడం లేదు.

వ్యాపారవర్గాల తాజా అంచనా ప్రకారం మొత్తం 4 లక్షల టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి. ఇందులో కొంత మార్గ మధ్యలో నౌకల్లో నిలిచిపోగా, ఇంకొంత పోర్టుల్లో, గోడౌన్లలో నిలిచిపోయింది. దీంతో వ్యాపారులు, రైతులు, మిల్లర్లు ఇబ్బందులు పడుతున్నారు. బాస్మతి బియ్యం ఎగుమతుల్లో ఇండియాది అగ్రస్థానం. అందులోనూ మనం పండించే బాస్మతి బియ్యం ఎక్కువగా ఇరాన్ సహా సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ వంటి గల్ఫ్, మిడిల్ ఈస్ట్ దేశాలకే వెళ్తుంది. మన దేశంలోని 50 శాతం ఎగుమతులు ఈ దేశాలకు ఎగుమతి అవుతాయి. అలాంటిది ఇప్పుడు ఈ దేశాలు యుద్ధ సంక్షోభంలో చిక్కుకోవడంతో ఎగుమతులపై ప్రభావం పడుతోంది. అంతర్జాతీయంగా రవాణా నిలిచిపోవడంతో దేశీయంగా బాస్మతి ధరలు తగ్గుతున్నాయి.

క్వింటాల్‌కు సగటున రూ.1, 000 వరకు ఇండియాలో ధరలు తగ్గుతున్నట్లు వ్యాపారవర్గాలు తెలిపాయి.

ముఖ్యంగా మధ్యప్ర దేశ్‌పై ఈ ప్రభావం ఎక్కువగా ఉందని అంటున్నారు. మన దేశం నుంచి రవాణా అయ్యే ఇతర ఉత్పత్తులపై కూడా ఇదే తరహా ప్రభావం ఉంది. మధ్యప్ర దేశ్‌లోని అరుదైన బర్వాని రకం అరటి ఎగుమతులు కూడా ఆగిపోయాయి. ఈ సంక్షోభం నివారణ అయితే, తిరిగి వ్యాపారం పుంజుకుంటుందని రైతులు, వ్యాపారులు ఆశిస్తున్నారు.

## మార్చి 8 నుంచి తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెగా రైతు మేళా

హైదరాబాద్, మార్చి 6: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 8,9 తేదీల్లో మెగా రైతు మేళాను( ఓవణజీ ఖీఎబిష్ట్రబీ ఓవశ్రీజీ ) నిర్వహిస్తున్నామని విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య( ఏజీనిజీఎజీ ) వెల్లడించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజేంద్ర నగర్ లోని విశ్వవిద్యాలయంలో రైతు మేళాను విజయవంతం చేయాలని కోరారు. మహిళా రైతుల సాధికారిత లక్ష్యంగా నిర్వహించనున్న ఈ మేళకు సుమారు 8 నుంచి 10 వేల మంది మహిళా రైతులు హాజరవుతున్నారని వివరించారు.రెండు రోజుల మెగా మహిళా రైతు మేళాలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న కీలక సవాళ్లు, వాటి పరిష్కారాల పై శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయన్నారు.

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ పరిధి లోని సెర్ప్‌కు చెందిన సుమారు మూడు వేల మంది మహిళా రైతులు ఈ కార్యక్రమానికి హాజరు అవుతారన్నారు.వివిధ ఆధునిక సాంకేతిక అంశాలపై సుమారు 70 నుంచి 80 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

## రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన పూర్తి..

హైదరాబాద్, మార్చి 6:రాజ్యసభ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పత్రాలు పరిశీలన శుక్రవారం పూర్తయింది. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన సాయి అనే వ్యక్తి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. రాజ్యసభ అభ్యర్థిగా బలపరుస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు నామినేషన్ పత్రాలు ఉండాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. కానీ ఆ సంతకాలు సాయి దాఖలు చేసిన నామినేషన్ పత్రాలపై లేవని అధికారులు వివరణ ఇచ్చారు. అందువల్ల ఈ పత్రాలను తిరస్కరించినట్లు వారు తెలిపారు.

దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అభిషేక్ సింఘ్వీకి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వరుసగా మరోసారి అవకాశం కల్పించింది. ఇక వేం నరేందర్ రెడ్డిని తొలిసారిగా రాజ్యసభకు ఎంపిక చేసింది. అసలు అయితే రాజ్యసభ సీటు ఒకటి అభిషేక్ మను సింఘ్వీకి కేటాయిస్తున్నట్లు పార్టీ అధిష్ఠానం గతంలో ప్రకటించింది.

ఇక మరో రాజ్యసభ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చాలా మంది పోటీ పడ్డారు. దాదాపు 16 మందితో కూడిన జాబితాను సిద్ధం చేసి .. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఎంపిక చేశారు. వివాదరహితుడు కూడా కావడంతో.. ఆయన వైపు అధిష్ఠానం మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

## బేగంపేటలో బాంబు కలకలం.. అధికారులు అప్రమత్తం

హైదరాబాద్, మార్చి 6:ఇటీవల విమానాశ్రయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. తాజాగా.. హైదరాబాద్‌లోని బేగంపేటలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. వాతావరణ శాఖ కార్యాలయానికి వచ్చిన ఈ బెదిరింపుతో పోలీసులు అప్రమత్తం అయ్యారు.

వెంటనే కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. అయితే బాంబు బెదిరింపుతో కార్యాలయంలోని సిబ్బంది, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ కేంద్రానికి గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది.

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. డాగ్ స్క్వాడ్ బాంబ్ స్క్వాడ్ బృందాలు కార్యాలయం అంతటా క్షుణ్నంగా తనిఖీలు చేపట్టాయి. నిత్యం వాతావరణ సమాచారంతో బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది ఈ ఆకస్మిక పరిణామంతో తీవ్ర టెన్షన్‌లో ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా సిబ్బందిని కార్యాలయం బయటకు పంపినట్లు సమాచారం.

ఇటీవల 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. ఇది కూడా అలాంటి ఆకతాయిల పని అయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తనిఖీలు కొనసాగిస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందవద్దని, పోలీసులు పరిస్థితిని సమీక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. నిందితులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం.




# స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## -హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్.

హన్మకొండ, మార్చి6(నేటినిజం ప్రతినిధి)స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హన్మకొండలోని డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పూల్ పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులతో చర్చించారు. పూల్ పరిసరాల్లో జరుగుతున్న మరమ్మతులు, సౌకర్యాల అభివృద్ధి పనులను సమీక్షిస్తూ ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. సిమ్మింగ్ పూల్ పనులపై హన్మకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోత్ అశోక్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీఐఐసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్‌ను ప్రజలకు మరింత ఉపయోగకరంగా మార్చేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పూల్‌కు వచ్చే యువత, విద్యార్థులు, క్రీడాకారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పూల్ నిర్వహణలో ప్రమాణాలు పాటిస్తూ క్రీడాకారులు సురక్షితంగా సాధన చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించాలని పేర్కొన్నారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఏప్రిల్ ఒకటి నుండి స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్, సంబంధిత శాఖల ఇంజనీర్లు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కేసీఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్, మార్చి 6:బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను నాచారం గుట్ట శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ప్రతినిధులు కలిశారు.

ఈ నెల 8 నుంచి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం ఆహ్వాన పత్రికను , స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భగా ఆలయ అర్చకులు కేసీఆర్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ , ఈవో రంగాచారి, అర్చకులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నాటికి వంశధార ఎత్తిపోతల పూర్తి

## -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

అమరావతి, మార్చి 6:గొట్టా బ్యారేజీ వద్ద వంశధార ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేసి, రానున్న ఏప్రిల్ నాటికి పూర్తి చేసేందుకు అన్ని ప్రాతిపదికన పూర్తి చేస్తామని, జలాశయం భవిష్యత్తులో జిల్లాకే తలమానికంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు మంచినీటి ఇబ్బందులు



చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శుక్రవారం ఆయన హీరమండలం మండలంలో పర్యటించి, జలాశయానికి నీటిని తరలించే ఎత్తిపోతల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పథకానికి సంబంధించిన విద్యుత్ పనులను యుద్ధ పేర్కొన్నారు. అంతేకాకుండా, హీరమండలం జలాశయ ప్రాంతాన్ని ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ఆయన వెల్లడించారు.

జలాశయం ద్వారా ఉద్దాన ప్రాంతంతో పాటు పలు నియోజకవర్గాలకు శాశ్వత మంచినీటి పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, దీనివల్ల పాతపట్నం, టెక్కలి, నరసన్నపేట నియోజకవర్గాలకు సాగు, మంచినీటి లభ్యత పెరుగుతుందని వివరించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# మిజోరం ఆహార ధాన్యాల సరఫరాలో నూతన అధ్యాయం: రైలు మార్గం ద్వారా పంజాబ్ నుంచి సైరాంగ్‌కు చేరిన 25,900 క్వింటాళ్ల బియ్యం

న్యూఢిల్లీ, మార్చి 6:మిజోరంలో ప్రయాణికుల, సరకు రవాణా రైలు సర్వీసుల ప్రారంభంతో ప్రయాణికుల రాకపోకలల్లోనూ, రాష్ట్రవ్యాప్తంగా సరకు రవాణాలోనూ గణనీయమైన మార్పు వచ్చింది. ఈ మార్పు కేవలం అనుసంధానతను మెరుగుపరచటమే కాక, ఆర్థిక వృద్ధిని, ఆ ప్రాంత పర్యాటక రంగాన్ని బలోపేతం చేసింది.

భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ), ఆహార ధాన్యాల సరకు రవాణా మొదటి రైలు మార్చి 3, 2026న సైరంగ్ రైల్వే స్టేషన్‌కు చేరుకోవటం కీలక ఘట్టం. 42 సరకు రవాణా రైలు పెట్టెల ద్వారా 25,900 క్వింటాళ్ల బియ్యంతో పంజాబ్ నుంచి ఈ రైలు సైరాంగ్ చేరుకుంది. ఆ రాష్ట్రంలో రైలు మార్గం ద్వారా సరకు రవాణా అనుసంధానాన్ని బలోపేతం చేయటంలో, నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థను మెరుగుపరచటంలో ఈ పరిణామం కీలక ముందడుగు. ఎఫ్‌సీఐ ఆహారధాన్యాల రైలు విజయవంతంగా సైరాంగ్ చేరుకోవటం ఆ స్టేషన్‌కు పెరుగుతున్న నిర్వహణ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. మిజోరాం రవాణా, ఆహార పంపిణీ వ్యవస్థకు మద్దతివ్వటంలో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరిస్తున్న పాత్రను ఇది స్పష్టం చేస్తుంది.

సెప్టెంబర్ 13, 2025న గౌరవ ప్రధానమంత్రి 51.38 కి.మీ. బైరబీ-సైరాంగ్ రైల్వే లైన్ ప్రారంభంతో మిజోరాం చరిత్రలో కీలక ఘట్టం నమోదైంది. ఈ భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ద్వారా మిజోరాం నేరుగా జాతీయ రైల్వే వ్యవస్థతో అనుసంధానమవటంతో రాజధాని ఐజ్వాల్, భారత రైల్వే పటంలో చోటు సంపాదించుకుంది. దీనివల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాక, నూతన రైల్వే ప్రాంతంలో గణనీయమైన ఆర్థిక వృద్ధికి, పర్యాటక రంగ అభివృద్ధికి సరికొత్త అవకాశాలు ఏర్పడతాయి.

మిజోరాంలో సరకు రవాణా పనితీరు

బైరబీ-సైరాంగ్ రైల్వే సెక్షన్ ప్రారంభమైనప్పటి నుంచి, ఆ మార్గంలో సరకు రవాణా కార్యకలాపాలు నూతనోత్తేజాన్ని పుంజుకున్నాయి. ఈ మార్గాన్ని ప్రారంభించిన కొద్దిసేపటికే 21 సిమెంట్ వ్యాగన్లతో మొదటి గూడ్స్ రైలు విజయవంతంగా సైరాంగ్‌కు చేరుకుంది. ఇది మిజోరాంనకు నిరంతర సరకు రవాణాకు నాంది పలికింది. ఏప్రిల్ 2025 నుంచి మార్చి 2026 వరకు సైరాంగ్ టెర్మినల్‌కు 30కి పైగా సరుకు రవాణా రైళ్లు వెళ్లాయి. మిజోరాంలో రైలు మార్గం ద్వారా సరకు రవాణా అభివృద్ధిని ఇది సూచిస్తుంది. ఈ సమయంలో సైరాంగ్ టెర్మినల్‌కు 3.5 రేక్స్ సిమెంట్ చేరుకుంది. రైలు మార్గం ద్వారా చేరుకున్న ఇతర వస్తువులు.. ఆటోమొబైల్స్ (2 రేక్స్), ఎరువులు (0.5 రేక్స్), స్టోన్ చిప్స్ (20.5 రేక్స్), ఇసుక (4 రేక్స్). వైవిధ్యమైన వస్తువుల నిర్వహణ ద్వారా సైరాంగ్ కీలక సరకు రవాణా కేంద్రంగా ఎదుగుతుందని నిరూపిత మవుతోంది. ఇది రాష్ట్రంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడటమే కాక, నిర్మాణ సామాగ్రి, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరాను గణనీయంగా మెరుగుపరుస్తుంది.

ముఖ్యంగా డిసెంబర్‌లో 119 ప్రయాణికుల వాహనాలను రవాణా చేసే మొదటి ఆటోమొబైల్ రేక్ సైరాంగ్‌కు చేరుకుంది. భారీ స్థాయిలో విలువైన వస్తువుల రవాణాలో ఈ రైలు మార్గానికున్న సామర్థ్యం రుజువైంది. పార్శిళ్ల రవాణాను బలోపేతం చేయటానికి భారతీయ రైల్వేలు చర్యలు ప్రారంభించాయి. వీటిలో ఉద్యానవన, త్వరగా పాడైపోయే ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసేందుకు రిఫ్రిజిరేటెడ్ పార్శిల్ వ్యాన్ సేవలను ప్రవేశపెట్టటం ద్వారా స్థానిక రైతులు, వ్యాపారులకు మార్కెట్లో నూతన అవకాశాలు లభిస్తాయి.

మిజోరాంలో పర్యాటక రంగానికి ఊతం

నూతన రైల్వే లైన్ మిజోరాంలో పర్యాటక రంగానికి కొత్త ఊపునిచ్చింది. ఆరు నెలలుగా రాష్ట్రానికి వచ్చే సందర్శకుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తుంది. ఫిబ్రవరి 12, 2026న నార్త్ ఈస్ట్ డిస్కవరీ సర్క్యూట్‌లో భాగంగా భారత్ గౌరవ్ డీలక్స్ ఏసీ టూరిస్ట్ రైలు తొలిసారిగా సైరాంగ్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవటంతో మిజోరాం రైల్వే సేవలు మరో కీలక ఘట్టాన్ని చేరుకున్నాయి.

భారతదేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు అమెరికా, నేపాల్ వంటి ఇతర దేశాల నుంచి 81 మంది పర్యటకులతో వచ్చిన ఈ ప్రత్యేక రైలు జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటంలో మిజోరం గుర్తింపును చాటిచెబుతోంది. రవాణా సౌకర్యం మెరుగవటంతో స్వదేశీ, విదేశీ పర్యాటకులు ఆకర్షితులవుతున్నారు. ఇది ఆతిథ్య, అనుబంధ రంగాల్లో ఉపాధి కల్పనకు దోహదపడుతుంది. పర్యావరణ, సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది. సమ్మిళిత వృద్ధి, ప్రాంతీయ సమైక్యత దృక్పథంతో ఈశాన్య రాష్ట్రాల్లో అభివృద్ధికి గమ్యస్థానంగా మిజోరాం నిలుస్తోంది.

పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ

సెప్టెంబర్ 2025లో బైరాబీ-సైరాంగ్ మధ్య రైలు సర్వీసుల ప్రారంభానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సైరాంగ్-ఆనంద్ విహార్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చి, వెళ్లే మార్గాల్లో 150 శాతానికి పైగా ప్రయాణికుల రద్దీ నమోదవటం విశేషం. సైరాంగ్-గౌహాతి, సైరాంగ్-కోల్‌కతా ఎక్స్‌ప్రెస్ రైలు కూడా 100 శాతానికి మించి నడుస్తున్నాయి. సైరాంగ్ నుంచి రైల్వే సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను, ప్రజల ఆదరణను ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రాంతీయ రవాణాను బలోపేతం చేస్తూ, ఫిబ్రవరి 9, 2026న సైరాంగ్ నుంచి సిల్చర్‌కు కొత్త రైలు సర్వీస్ ప్రారంభమైంది. ఇది అస్సాంలోని విద్య, వైద్య, వాణిజ్య కీలక కేంద్రమైన బరాక్ వ్యాలీతో మిజోరాంని అనుసంధానిస్తుంది.

రైల్వే అనుసంధానత విస్తరణ మిజోరాం చరిత్రలో కీలక మలుపు. రవాణా సౌకర్యాలను మెరుగుపరచటం, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయటం, పర్యాటక రంగానికి ఊతమివ్వటం ద్వారా రాష్ట్రంలోని విప్లవాత్మక మార్పుల్లో రైల్వేలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మౌలిక సదుపాయాల నిరంతర అభివృద్ధి వల్ల ఈశాన్య భారతంలో సులభంగా చేరుకోగలిగే, అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మిజోరం ఎదుగుతుంది.

# వర్క్‌షాప్‌లు సక్రమంగా నిర్వహించాలి..

గుంటూరు, మార్చి 6:జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ఆర్ఏఎంపీ (ఖీంఓఖ) కార్యక్రమం ద్వారా నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాప్‌లను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్ఏఎంపీ ద్వారా వెండర్ డెవలప్‌మెంట్, ఉద్యమ్, ఈఎన్‌డీపీ వంటి వర్క్‌షాప్‌లను ఎంఎస్ఎంఈలు, అమ్మకదారులు, తయారీ దారులకు వ్యాపార నైపుణ్యాలపై అవగాహన కల్పించేలా శిక్షణ సంస్థలు సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఇందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిశ్రమల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

పరిశ్రమల స్థాపన కోసం సింగిల్ విండో ద్వారా వచ్చిన దరఖాస్తులను ఎస్ఎల్ఏ గడువు లోపే అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. అలాగే పీఎంఈజీపి, ముద్రా, పీఎంఎఫ్ఎంఈ, స్టార్టప్ ఇండియా వంటి పథకాలతో పాటు మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్‌కు నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసి అవి నూరుశాతం గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



జిల్లాలో క్యాబినెట్ ఆమోదం పొందిన ఎంవోయూల ప్రకారం పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో వివిధ పరిశ్రమలకు సంబంధించిన రాయితీల కింద 15 క్లెయిమ్‌లకు రూ.3,39,06,843 మంజూరు చేస్తూ సమావేశంలో కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ. జయలక్ష్మి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎంఎల్ఎన్ రావు, డీపీఓ సాయికుమార్, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డీడీ చెన్నయ్య, ఉద్యాన శాఖ అధికారి రవీంద్రబాబు, డీసీఎల్ఏ గాయత్రిదేవి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవంాావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి, సీపీడీసీఎల్, ఆర్టీఓ శ్రీహరి, సిక్కి ఆర్ఎం పరిమళ, డీఐసీఐఐ జిల్లా కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

# ‘వికె కోల్ మైన్ బొగ్గు ఉత్పత్తిని సింగరేణి కార్మికులతోనే తీయాలి’

## - గుర్తింపు సంఘం ఏఐటీయూసీ డిమాండ్

అమరావతి, మార్చి 6: జీకే ఓసి నుండి జెవిఆర్‌ఓసికి డిప్యూటేషన్‌పై పంపిన కార్మికులను వెంటనే తిరిగి వెంకటేష్ ఖని ఓపెన్ కాస్ట్‌లో నియమించాలని, కార్మికుల సంఖ్య తగ్గిపోతే కొత్తగూడెం ఏరియాలో ప్రజానీకం, వ్యాపారవర్గం కూడా ప్రత్యక్షంగా



కోల్ క్రషర్స్, బొగ్గు రవాణా అన్నీ కూడా సింగరేణి సిబ్బందితోనే నడిపించాలని వి కే సి ఎం కు సరైన సిబ్బంది,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్‌ని సమకూర్చాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ మల్లికార్జున్ రావు, కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ సారథ్యంలో శుక్రవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజుకు మెమోరాండం అందించారు. కొత్తగూడెం ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు మాటాడుతూ.. కొత్తగూడెం ఏరియా లోని గౌతంఖని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ మూసేసిన తర్వాత కొత్తగూడెం ఏరియా నుండి వివిధ ఏరియాలకు అలాగే సత్తుపల్లి ఏరియాకు డిప్యూటేషన్ మీద పంపినటువంటి కార్మికులందరినీ కూడా తిరిగి వెంటనే వీ కే సీ ఎం లో నియమించాలని కోరారు.

వికె సి ఎం ప్రైవేటీకరణ చేసినట్లయితే కొత్తగూడెంలో పరోక్షంగా మనుగడ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టిపరిస్థితిలో డిప్యుటేషన్ మీద వెళ్లిన కార్మికులను తిరిగి వికెసిఎంలో నియమించి కొత్తగూడెం ఏరియాను కాపాడాలని ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ రాములు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ హుమాయిన్, వికే సి ఎం పిట్ సెక్రటరీ ఎంఆర్‌కే ప్రసాద్, ఏరియా స్టోర్స్ పిట్ సెక్రెటరీ కమల్, వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ మధు కృష్ణ, రాజేశ్వరావు, సాంబమూర్తి, బండారి మల్లయ్య, రమణ, సురేశ్, సాయి పవన్, రవి పాల్గొన్నారు.

# ‘యువత నైపుణ్యాభివృద్ధి అవకాశాలకై దరఖాస్తుల ఆహ్వానం’

## -బీఆర్ఏఓయూ జేడీ, ఎస్సీ, ఎస్టీ సెల్ లైజన్ ఆఫీసర్ డా.ధర్మానాయక్

నల్గొండ, మార్చి 6:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బీఆర్ఏఓయూ) సహకారంతో స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఏఓయూ జాయింట్ డైరెక్టర్, ఎస్సీ, ఎస్టీ సెల్ లైజన్ ఆఫీసర్ డా.బి.ధర్మానాయక్ తెలిపారు. నల్లగొండలోని ఎన్జీ కళాశాల ప్రాంగణంలోని బీఆర్ఏఓయూ ఉమ్మడి జిల్లా రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్స్, అధికారులతో నిర్వహించిన సమావేశం అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీ వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి ఆలోచనతో విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, గిరిజనులు, ఆదివాసీలకు ఉచితంగా లేదా అత్యల్ప ఫీజుతో ఉన్నత విద్య అందించేందుకు యూనివర్సిటీ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగానే గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు సాంకేతిక, ఉపాధి ఆధారిత కోర్సులు అందించడమే ప్రధాన లక్ష్యంగా స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ ద్వారా ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు.

శిక్షణలో మొబైల్ ఫోన్ రిపేరింగ్, కంప్యూటర్ హార్డ్ వేర్, ఆటోమొబైల్ సర్వీసింగ్, ఎలక్ట్రిషియన్, సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్ వంటి కోర్సులు అందుబాటులోకి తెచ్చిందన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి వర్సిటీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ ఇస్తామన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణకు ఎంపికైన వారికి కొన్ని ప్రాంతాల్లో ఉచిత వసతి, భోజన సదుపాయాలు కూడా కల్పించబడే అవకాశం ఉందని తెలిపారు. అర్హతలు, కోర్సుల వివరాలు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారం నల్లగొండలోని వర్సిటీ రీజినల్ కేంద్రంలో గాని, ఉమ్మడి జిల్లాలోని వర్సిటీ అధ్యాయన కేంద్రాల్లో గాని సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఏఓయూ ఉమ్మడి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ డా.బొజ్జ అనిల్‌కుమార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్స్ శ్రీకాంత్, బద్దం మహేశ్ పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలి : ఆర్.రామచంద్రయ్య

నల్గొండ, మార్చి 6:పాఠశాల స్థాయిలోని బాల, బాలికలకు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలని, దీంతో నవ సమాజం వాటి బారిన పడకుండా ఉంటుందని విద్యాశాఖ సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారి ఆర్.రామచంద్రయ్య అన్నారు. నల్లగొండలోని డైట్‌లో విద్యాశాఖ- సమగ్రశిక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో జిల్లా స్థాయిలో కౌమార విద్యపై- ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యార్థులకు పోస్టర్ పెయింటింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కౌమార విద్యా కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 84 ఉన్నత పాఠశాలను ఎంపిక చేసి ఆయా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు కౌమార దశలో కలిగే శారీరక, మానసిక, ఉద్వేగ పరమైన మార్పులపై అవగాహన కల్పించామన్నారు. అదే విధంగా హెచ్ఐవీ, ఎయిడ్స్, సంక్రమిత వ్యాధుల నివారణకు అవసరమైన జీవన నైపుణ్యాలను పెంపొందించడం విద్యార్థులకు శిక్షణతో పాటు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోస్టర్ పెయింటింగ్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందచేసినట్లు వెల్లడించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సమన్వయకర్త వి.సుధాకర్ మాట్లాడుతూ.. పాఠశాలలోని విద్యార్థులు కౌమార దశ నుండే హెచ్ఐవీ, ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. హెచ్ఐవీ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ ఆర్రూరు జానయ్య, జిల్లాలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, గైడ్ టీచర్స్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ‘ప్రజాదర్బార్’

అమరావతి, మార్చి 6: అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ‘ప్రజాదర్బార్’ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ప్రజల నుంచి దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు స్వయంగా అర్జీలను స్వీకరించారు.ఉదయం నుంచి కార్యాలయానికి వచ్చిన వృద్ధులు, మహిళలు, రైతులు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లూరి బసవేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండలి రామమోహనరావు,అవనిగడ్డ క్లస్టర్ ఇంచార్జ్ బండే రాఘవ,అశ్వరావుపాలెం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు పార్టీ నాయకులు నాగిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అనిర్వచనీయం

## -ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

నల్గొండ, మార్చి 6: సమాజంలో విభిన్న పాత్రలను సమర్ధవంతంగా పోషిస్తూ దేశ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడు తున్న మహిళల కృషి అనిర్వచనీయం అని ఎంజీయూ వీసీ ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. అయితే ప్రతి ఒక్కరు మహిళా హక్కులను పరిరక్షిస్తూ వారికి సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ భవిష్యత్‌లో నేడు మహిళలు సాధిస్తున్న అసాధారణ విజయాలు, అనేక సవాళ్లను ఎదుర్కొంటూ పురోగతి సాధించడాన్ని ఆయన వివరిస్తూ కీర్తించారు.



ఓయు జర్నలిజం విశ్రాంత ప్రొఫెసర్, తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యురాలు పద్మజ షా మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు మద్దతుగా నిలవడం సామాజిక అవసరం, బాధ్యతగా ఉందన్నారు. కుటుంబాలు, సంస్థలు, సమాజ పురోగతిలో మహిళల గణనీయమైన పాత్రను పోషిస్తూ అన్ని రంగాల్లో పురోగతికి స్త్రీల పాత్ర మూలంగా ఉందన్నారు. నార్కట్‌పల్లి ఎస్ఐ కోట కరుణాకర్ మాట్లాడుతూ.. మహిళా భద్రత, శ్రేయస్సు పట్ల దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల నుండి తమను తాను రక్షించు కోవాలన్నారు. అంతే కాకుండా బాధ్యతాయుతమైన ప్రవర్తనతోనే ఇతరులకు మార్గదర్శకంగా ఉండవచ్చని తెలిపారు. ఉన్నత విద్యావంతులుగా ఎదిగి సమాజంలోని నేడు సమస్యగా మారిన మాదకద్రవ్యాలు, సైబర్ క్రైం, హింసకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాల్సిన కర్తవ్యం నేటి యువత, విద్యార్థులపై ఉందన్నారు. అనంతరం వర్సిటీలో మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ పెయింటింగ్, పాటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఎంజీయూ ఇంటర్నల్ సెల్ డైరెక్టర్, వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.వసంత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ రేఖా, వివిధ విభాగాల ప్రొఫెసర్స్, అసిసెంట్ ప్రొఫెసర్స్, ఇంటర్నల్ సెల్ సభ్యులు ప్రొ.శ్రీలక్ష్మి, డా.లక్ష్మీప్రభ, వర్సిటీ వివిధ విభాగాల మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు, బోధన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక..

నల్గొండ, మార్చి 6: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగముగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు లో పారిశుధ్య పనులను జిల్లా ప్రత్యేకాధికారి, సి డి ఎం ఏ డిప్యూటీ డైరెక్టర్ సీహెచ్ జ్యోష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ 99 రోజుల ప్రగతి ప్రణాళికను సక్రమముగా నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీ లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయాలన్నారు. శానిటేషన్, త్రాగునీరు, లైట్లు, మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టు పాత్ర కీలకమైంది : ఎమ్మెల్యే మల్లారెడ్డి



హైదరాబాద్, మార్చి 6: సమాజంలో జర్నలిస్టు పాత్ర కీలకమైందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డిలు అన్నారు. ఈ మేరకు మేడిపల్లి మండల ప్రింట్ మీడియా సీనియర్స్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీని శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో వారు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంతపాధాన్యత కలిగినదని, నిష్పాక్షికమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలోఎంతో గురుతర బాధ్యత కలిగి వృత్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు డి.రాజిరెడ్డి, వి.రవీందర్‌గౌడ్, వి.రవిచంద్ర, సీహెచ్.సుదర్శన్, సంకూరి మురళి, లెల్లపాటి నర్సింహారెడ్డి, ఇ.జయపాల్ రెడ్డి, ఎ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నెల 26 నుంచి ఏప్రిల్ 6 వరకూ ఖేలో ఇండియా గిరిజన ఆటలు..

న్యూఢిల్లీ, మార్చి 6:ఖేలో ఇండియా గిరిజన ఆటల (కేఐటీజీ) ప్రారంభ కార్యక్రమాన్ని మార్చి నెల 26వ తేదీ నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్, జగ్‌దల్‌పూర్, సర్గుజా నగరాలలో నిర్వహిం చనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా గురువారం ప్రకటించారు.

ఈ ఆటల్లో భాగంగా అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, విలువిద్య, ఈత, కుస్తీ విభాగాల్లోనూ పతకాల్ని ప్రదానం చేయడానికి పోటీలు నిర్వహిస్తారు. వీటికి అదనంగా మల్లఖంబ్, కబడ్డీలను ప్రదర్శన విభాగంలో నిర్వహిస్తారు. కేఐటీజీలో దేశంలోని చాలావరకూ రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలు పాల్గొంటాయి.

"ఖేలో ఇండియా గిరిజన ఆటల ఉద్దేశం ఆడాలనే కోరిక కలిగిన ప్రతి యువ ప్రతినిధికీ అవకాశాన్నీ, వేదికనీ అందించడమే. ఇది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వికసిత్ భారత్ దృష్టికోణంలో భాగం. ఈ యాత్రలో ఆటలకు చాలా పెద్ద పాత్ర ఉంది" అని డాక్టర్ మాండవియా అన్నారు.

మొదటి ఖేలో ఇండియా గిరిజన ఆటల (కేఐటీజీ) లోగోనీ, థీమ్ సాంగ్‌తో పాటు మస్కట్‌నీ డిసెంబరు 23న బిలాస్‌పూర్‌లో స్వర్గీయ బి.ఆర్. యాదవ్ స్పోర్ట్స్ స్టేడియంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయ్‌తో పాటు ఉపముఖ్యమంత్రి శ్రీ అరుణ్ సావ్ కూడా పాల్గొన్నారు.

ఈ ఆటలు గిరిజన ప్రాంతాల్లో ఎదుగుతున్న ప్రతిభావంతులను ప్రోత్సహించడంలో కీలక పాత్రను పోషిస్తాయని డాక్టర్ మాండవియా అన్నారు. "గిరిజన ప్రాంతాల ప్రతిభావంతుల్ని తెర ముందుకు తీసుకురావడం చాలా ముఖ్యం. మన ఆటగాళ్ల సంఖ్య అంతకంతకూ విస్తరించవలసిన అవసరం ఇప్పుడు ఉంది. గిరిజన సముదాయంలోని ప్రతిభావంతులైన యువతను త్వరగా గుర్తించాలని, వారికి వ్యవస్థీకృత పద్ధతిలో సాయాన్ని అందించాలని, వారిని జాతీయ క్రీడల ప్రణాళికలో చేర్చాలని వేం చొరవ తీసుకుంటున్నాం" అని డాక్టర్ మాండవియా వివరించారు.

కేఐటీజీ-2026ను యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏఐ), భారతీయ ఒలింపిక్ సంఘం, జాతీయ క్రీడా సమాఖ్యలతో పాటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర నిర్వాహక సంఘం కలిసికట్టుగా నిర్వహిస్తాయి. ఈ ఆటలకు సాంకేతిక ప్రమాణాలను అంతర్జాతీయ పోటీలకు అనుగుణంగా నిర్దేశిస్తారు.

అధికారిక మస్కట్ పేరు 'మోర్‌వీర్'. ఈ పేరు ఛత్తీస్‌గఢ్ సాంస్కృతిక వారసత్వంతో ముడిపడి ఉంది. రెండు పదాలతో ఇది రూపొందింది.. దీన్లో మోర్ అంటే ఛత్తీస్‌గఢ్ భాషలో 'నా' లేక 'మన' అని అర్థం. ఇక 'వీర్' అంటే సాహసానికీ, పరాక్రమానికీ సూచిక. మోర్‌వీర్ భారత గిరిజన సమాజాల ఉత్సాహం, గౌరవంలతో పాటు గుర్తింపునకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

గిరిజన క్రీడాకారులకు అంకితం చేసిన ఈ కీలక జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యాన్ని ఇస్తున్న మొదటి రాష్ట్రంగా ఛత్తీస్‌గఢ్ నిలిచింది. ఇది భారత క్రీడా ప్రస్థానంలో గిరిజన సాధికారితతో పాటు క్షేత్ర స్థాయిలో భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే దిశలో ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తుంది.

కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన ప్రసిద్ధ ఖేలో ఇండియా పథకంలో ఖేలో ఇండియా గిరిజన ఆటలు ఓ భాగం. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే కాకుండా, క్రీడల్లో ప్రావీణ్యాన్ని పెంపొందించడం కూడా ఈ పథకం ధ్యేయం. స్పోర్ట్స్ బ్రాడ్‌కాస్టింగ్ సిగ్నల్స్ చట్టం-2007లో భాగంగా ఖేలో ఇండియా గేమ్స్‌ను ' జాతీయ ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం'గా 2020వ సంవత్సరంలో ప్రకటించారు.

# తిరువనంతపురంలో అధునాతన పట్టణ పారిశుద్ధ్యానికి ఊతమిస్తున్న ఏఐ రోబోట్

న్యూఢిల్లీ, మార్చి 6:స్వచ్ఛ భారత్ మిషన్?అర్బన్ 2.0 కింద అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లోని కాలువలను సురక్షితంగా, ఖచ్చితంగా, మానవ ప్రమేయం లేకుండా శుభ్రం చేయడం కోసం ఏఐ ఆధారిత జీ-స్పైడర్ రోబోట్‌ను తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ వినియోగంలోకి తీసుకొచ్చింది.

మనుషుల ద్వారా వ్యర్థాలను తొలగించే పద్ధతిని పూర్తిగా నిర్మూలించడానికి, ప్రమాదకరమైన, చేరుకోలేని ప్రాంతాలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల భద్రతను నిర్ధారించడానికి తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఒక కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా తంపానూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని అమాయిజాంచన్ కాలువ వద్ద కృత్రిమ మేధతో పనిచేసే 'జీ స్పైడర్' అనే రోబోటిక్ వ్యవస్థను ప్రవేశపెట్టింది.

అమాయిజాంచన్ కాలువ ముఖ్యంగా తంపానూర్ రైల్వే స్టేషన్ కింద ఉన్న మూసివేసిన భాగం. శుభ్రం చేయడం చాలా సవాలుతో కూడుకున్న పని. ఎత్తు తక్కువగా ఉండటం, నిరంతర నీటి ప్రవాహం, ఇరుకైన పని పరిస్థితులు మనుషులు సురక్షితంగా లోపలికి వెళ్లే మార్గాలు లేకపోవడం వల్ల సాధారణ పద్ధతుల్లో దీనిని తరుచూ శుభ్రం చేయడం, నిర్వహించడం అత్యంత కష్టతరంగా మారింది.

ఈ అడ్డంకులను అధిగమించడానికి స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ ఎంబీ రాజేష్ కృత్రిమ మేధతో పనిచేసే ఈ రోబోటిక్ కెనాల్ క్లీనింగ్ వ్యవస్థను ప్రారంభించారు. ఈ కార్యక్రమం తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, టెక్నోపార్క్‌కు చెందిన జెన్‌రోబోటిక్ ఇన్నోవేషన్స్ (ప్రసిద్ధ 'బాండికూట్' రోబోల తయారీదారులు) మధ్య కుదిరిన ఉమ్మడి భాగస్వామ్యాన్ని సూచిస్తుంది.

ఈ అధునాతన రోబోటిక్ వ్యవస్థ ప్రవేశపెట్టడం వల్ల కార్మికులు ప్రమాదకరమైన, అపరిశుభ్రమైన వాతావరణంలోకి వెళ్లాల్సిన అవసరం పూర్తిగా తప్పుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం వ్యర్థాల నిర్వహణలో పని సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, భద్రతా ప్రమాణాలను గణనీయంగా బలోపేతం చేసే ఒక విప్లవాత్మక చర్యగా వారు పేర్కొన్నారు.

జెన్‌రోబోటిక్ ఇన్నోవేషన్స్ రూపొందించిన జీ స్పైడర్, కాలువను శుభ్రపరిచే స్వయంచాలక రోబో. దీనిని సంక్లిష్టమైన, ప్రమాదకర కాలువ పరిసరాల్లో మనుషులు వెళ్లి పని చేయలేని చోట శుభ్రపరిచేందుకు రూపొందించారు. కేబుల్ డ్రైవెన్ ప్యారలల్ రోబోటిక్స్ ఆర్కిటెక్చర్‌పై రూపొందించారు. కృత్రిమ మేధ ఆధారిత విజన్, సెన్సార్ ఇంటెలిజెన్స్ ద్వారా శక్తిని పొందుతుంది. ఇది పేరుకుపోయిన వ్యర్థాలను ఖచ్చితంగా గుర్తించి, అంచనా వేసి, తొలగించడానికి వీలు కల్పిస్తుంది.

అధునాతన యంత్ర సాంకేతికతను ఉపయోగించి ఈ వ్యవస్థ వ్యర్థాల రకాలను, నీటి ప్రవాహ పరిస్థితులను నిర్మాణపరమైన సవాళ్లను స్వయంప్రతిపత్తంగా గుర్తించి, తదనుగుణంగా తక్షణమే మారుతుంది. ఐదు-డిగ్రీల-స్వేచ్ఛ కలిగిన దీని రోబోటిక్ యంత్రాంగం, జీవక్రియలను పోలి ఉండే బయోమిమెటిక్ క్లా-టైప్ గ్రాబర్‌తో అమర్చబడి ఉంటుంది. ఇది మిశ్రమ అసమాన వ్యర్థాలను ఖచ్చితమైన స్థానంలో పట్టుకోవడానికి సురక్షితంగా తరలించడానికి సహాయపడుతుంది. సేకరించిన వ్యర్థాలను నేరుగా నిర్దేశించిన వాహనాల్లోకి మళ్లిస్తుంది. దీనివల్ల వ్యర్థాల గుర్తింపు నుంచి సురక్షితమైన విసర్జన వరకు మొత్తం ప్రక్రియ మానవ ప్రమేయం లేకుండా పూర్తవుతుంది.

తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ అమల్లోకి తీసుకొచ్చిన జీ స్పైడర్ ఏఐ ఆధారిత రోబోటిక్ వ్యవస్థ.. పట్టణ పారిశుద్ధ్య రంగంలో ఒక విప్లవాత్మక మార్పును సూచిస్తుంది. కాలువల శుభ్రతను ఆటోమేషన్ చేయడం ద్వారా ఈ రోబో పారిశుద్ధ్య కార్మికులకు విష వాయువులు, కలుషిత నీరు, ప్రమాదకర వ్యర్థాలతో నేరుగా సంబంధం లేకుండా చేసి, వారి భద్రతను గణనీయంగా పెంచుతుంది. నీటి మట్టం ఎక్కువగా ఉన్నప్పుడు నిరంతర ప్రవాహం ఉన్న పరిస్థితుల్లో కూడా సమర్థవంతంగా పనిచేసేలా రూపొందించిన జీ స్పైడర్.. పట్టణ నీటి మార్గాల నిర్వహణ ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం కొనసాగేలా చూస్తుంది. ఇది ప్లాస్టిక్, పదునైన వస్తువులు, ఇతర హానికరమైన పదార్థాలతో కూడిన మిశ్రమ, ప్రమాదకర వ్యర్థాలను సురక్షితంగా బయటకు తీయగలదు. తద్వారా పారిశుద్ధ్య ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. క్రమబద్ధమైన, వ్యవస్థీకృత శుభ్రత ద్వారా ఈ రోబో డ్రైనేజీ సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఇది పట్టణ వరదలను నివారించడంలో, నగరాన్ని శుభ్రంగా, సురక్షితంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

జీ స్పైడర్ ఆటోమేటెడ్ కెనాల్ క్లీనింగ్ రోబోట్ విస్తరణ సురక్షితమైన, యంత్రీకమైన, సాంకేతికతతో కూడిన కాలువల నిర్వహణ దిశగా ఒక నిర్ణయాత్మక మార్పును సూచిస్తుంది. కార్మికులు ప్రమాదకరమైన వాతావరణంలోకి వెళ్లాల్సిన అవసరం లేకుండా చేయడం ద్వారా ఈ కార్యక్రమం పారిశుద్ధ్య కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పిస్తుంది. పని సామర్థ్యాన్ని పెంచుతుంది. స్థిరమైన పట్టణ మౌలిక సదుపాయాల వ్యవస్థలను బలోపేతం చేస్తుంది. విస్తరించదగిన, అనుసరణీయమైన నమూనాగా నిలుస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర అధిక ముప్పు కలిగిన కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలో సాంకేతికతను అమలు చేయడానికి ఈ జీ స్పైడర్ ఒక బలమైన ఉదాహరణగా నిలుస్తుంది.

స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఇటువంటి సాంకేతిక ఆధారిత చర్యలు పట్టణ పారిశుద్ధ్య వ్యవస్థలను ఆధునీకరించడానికి రాష్ట్రాలు కొత్త ఆవిష్కరణలను ఏ విధంగా స్వీకరిస్తాయో ప్రతిబింబిస్తాయి. అదే సమయంలో పారిశుద్ధ్య కార్మికుల గౌరవం, భద్రత, శ్రేయస్సుకు ఇవి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయి.

# టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతల స్వీకరణ



తిరుపతి, మార్చి 6: టీటీడీ ఈవో గా ముద్దాడ రవిచంద్ర శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఉన్న అశోక్ సింఘాల్‌ను అక్కడి నుంచి బదిలీ చేయడంతో ఆయన స్థానంలో రవిచంద్రకు ఈవోగా స్థానం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం ముందు ఈవో మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు.

శ్రీవారి భక్తులకు సాటి భక్తుడిగా సేవ చేస్తానని చెప్పారు. భక్తుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో భక్తులకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

# రాజ్యసభ సభ్యులు అభిషేక్ మను సింగ్వి కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత బమ్మిడి

ఖమ్మం, మార్చి 6 (నేటినిజం ప్రతినిధి) :?తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన అభిషేక్ మను సింగ్విని ఖమ్మం జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

హైదరా బాద్‌లోని తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న ప్రత్యేక ఛాంబర్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా అభిషేక్ మను సింగ్వి కి కాంగ్రెస్ నేత బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తన హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ హక్కుల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటులో అభిషేక్ మను సింగ్వి బలమైన గొంతుకను వినిపిస్తారనే ఆశాభావాన్ని కాంగ్రెస్ నేత బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ వ్యక్తం చేశారు.

# సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్‌కు ఈ నెల 31 ఆఖరు

నల్గొండ, మార్చి 6: భద్రాచలం సీతారాముల కల్యాణ తలంబ్రాలు పొందేందుకు తెలంగాణ ఆర్టీసీ చేపడుతున్న కల్యాణ తలంబ్రాల బుకింగ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కోదాడలోని బస్ డిపోలో సీతారాముల కల్యాణ తలంబ్రాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

ఈ నెల 27న శ్రీరామ నవమి అనంతరం స్వామివారి కల్యాణ తలంబ్రాలను బుకింగ్ చేసుకున్న వారికి ఆర్టీసీ సిబ్బంది ఇంటికి వచ్చి తలంబ్రాల ప్యాకెట్లు అందిస్తుందన్నారు. ఇందుకోసం రూ.151 తో బుకింగ్ చేసుకోవాలని సూచించారు. భద్రాద్రి తలంబ్రాల కోసం బుకింగ్ చేసుకోవాల్సిన వారు 96669 31799, 91542 98693 నంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్గో మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ నాగేశ్వరరావుతో పాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లం, పట్టిక పట్టుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

## -300కేజీల పట్టిక 100కేజీల బెల్లం పట్టివేత : ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి



వరంగల్, మార్చి6:నర్సంపేట మున్సిపాల్టీ పరిధిలోనీ ముత్తోజిపేట లో వాహనాలను తనిఖీ చేస్తుండగా 300 కిలోల పట్టిక,100 కిలోల బెల్లం,5 లీటర్ల నాటు సారాను పట్టుకున్నట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు.వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు మరియు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేట పరిధిలో నాటుసారా నియంత్రణ కొరకు ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించి అందులో భాగంగా విస్తృత తనిఖీలను చేపట్టడం జరిగిందన్నారు. తనిఖీలో భాగంగా నాటుసారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముడి పదార్థాల రవాణా చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారం తో నర్సంపేట మున్సిపాలిటీ ముత్తోజి పేట వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డి పల్లెకు చెందిన బానోతు రాజన్న ఏలి యాస్ టీక్య అనే వ్యక్తి బెల్లం, పట్టిక ను కారులో రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.కారును తనిఖీ చేయగా 300 కేజీల పట్టిక , 100 కేజీల బెల్లం, ఐదు లీటర్ల నాటుసార, టాటా విస్టా కారు, ఒక మొబైల్ ఫోన్ సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో నర్సంపేట ఎక్సైజ్ నరేష్ రెడ్డి ఎస్సై శార్వాణి సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# గిరిజన కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ

## -అడవిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## -అటవీ క్షేత్ర అధికారి శ్రీనివాస్

ఆదిలాబాద్, మార్చి 6:మండలంలోని ఏదులపాడు గ్రామ పంచాయతీలో అడవి శాఖ ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. అడవి ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎక్కువగా వంట కోసం కట్టెలపై ఆధారపడటం వల్ల అడవులకు నష్టం జరుగుతోందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో గిరిజన కుటుంబాలు కట్టెలపై ఆధారపడకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఏదులపాడు గ్రామంలో అడవి శాఖ తరఫున మొత్తం 20 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ అడవి ప్రాంతాల్లో నివసించే ప్రజలకు వంట కోసం సౌకర్యం కల్పించడంతో పాటు అడవులను సంరక్షించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గిరిజనులు కట్టెల కోసం అడవిలోకి వెళ్లే అవసరం తగ్గి పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌పి ఓ-2 శ్రీనివాస్, జి. నరేష్, సి.హెచ్. మనోహర్, జి. శ్రీలేఖ (ఎఫ్‌బీఓ), గ్రామ సర్పంచ్ పార్వతి అంబారావు, పంచాయతీ కార్యదర్శి, అశోక్, మోతీరాం పటేల్, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# 2 వార్డులో సమస్యలను పరిశీలిస్తున్న అధికారులు

## -ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి
## -ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం

నర్సంపేట. మార్చి 6: ప్రజా సమస్యలను పరిష్కరిస్తేనే ఉద్దేశ్యంతో వార్డుల పర్యటన చేపట్టడం జరుగుతుందనీ పర్యటించడం జరిగిందన్నారు, ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల



మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీలక్ష్మి రామానంద్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డులో స్థానిక కౌన్సిలరు కాంపెల్లి వీణ-విజేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం పర్యటించారు. చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్ మాట్లాడుతూ 2వ వార్డులో అధికారులతో కలిసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉదయం నుండి వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి అనేక సమస్యను పరిశీలించామని, వార్డులను సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

2వ వార్డులో స్థానిక కౌన్సిలరు వీణ-విజేందర్ రెడ్డితో వార్డులో పర్యటిస్తున్న ప్పుడు వార్డులో ముఖ్యంగా వాటర్ సమస్య ఉందని గుర్తించడం జరిగిందని, పాడైపోయిన బోర్లు అలాగే బావులు రిపేర్ చేయించి అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టామని త్వరలోనే బావులు బోర్ల ద్వారా నీటిని అందిస్తామని వివరించారు. వార్డులో అవసరమైన సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెడతామని వార్డును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సిబ్బందికి వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న మీ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, సానిటేషన్ ఎస్సై శ్యామ్, 3వ వార్డు కౌన్సిలరు ముత్తినేని వెంకన్న, 4వ వార్డు కౌన్సిలరు బీరం భరత్ రెడ్డి, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ యుగంధర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల నవీన్, చిదురాల రాంరెడ్డి, దూపటి కుమార్, కేశపాక సాంబయ్య, ఎండీ రజాక్, రహీంలు పాల్గొన్నారు.

# తాగునీటిలో మురుగు వాసన..

## -మా సమస్యను పట్టించుకోండి అంటూ ఆవేదన
## -మున్సిపల్ కమిషనర్‌కు మూడు సార్లు దరఖాస్తులు ఇచ్చినా ఫలితం లేదు.
## -ఇప్పుడు పట్టించుకునే వారు లేరని బాధితుడి వేదన
## -అధికారి నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం
## -కొత్త కమిషనర్ వస్తేనే మున్సిపల్ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజల ఆశ

హైదరాబాద్, మార్చి 6: స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపల్ పరిధిలో తాగునీటిలో మురుగు నీరు కలు స్తోందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ బాధితుడు బకెట్‌లో నీటిని తీసుకు ని



మున్సిపల్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. స్థానికంగా గాంధీ బొమ్మ సమీపంలోని 2-9/2 నెంబర్ గల ఇంటి ముందు నివసిస్తున్న వెలమజల వెంకట్ రెడ్డి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి సారు ఇటు చూడండి..ఈ నీళ్ల వాసన చూడండి అంటూ బకెట్‌లో తీసుకొచ్చిన తాగునీటిని అధికారులకు చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశాడు. తాగునీటిలో మురుగు నీరు కలుస్తోందని ఇప్పటికే మున్సిపల్ కమిషనర్‌కు మూడుసార్లు దరఖాస్తులు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎన్నికల సమయంలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు పట్టించుకునే వారు లేరని మండిపడ్డాడు.

మా సమస్యను ఒక్కసారి చూసి పరిష్కారం చేయండి సారు అంటూ కలెక్టర్‌ను ఈ సందర్భంగా బాధితుడు కోరాడు. ప్రజలకు సరఫరా చేసే తాగునీరు ఇలా ఉండడం చాలా బాధాకరమని పేర్కొన్నాడు. ప్రాంతం లో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు నీరు నిలిచిపోతూ అదే నీరు తాగునీటి పైపుల్లోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యంతో మున్సిపాలిటీలో సమస్యలు రోజురోజుకు పెరు గుతున్నాయి. ప్రస్తుతం మున్సిపాలిటీలో సమస్యలపై సరైన స్పందన లేదు. కొత్తగా ఏర్పడిన స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే నూతన కమిషనర్ వస్తేనే పరిస్థితి మారే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఏపీ భవిష్యత్తుపై ఏపీ సీఎం ఫోకస్

ఏపీ శాసనసభలో సీఎం చంద్రబాబు కీలక ప్రసంగం చేశారు. స్వర్ణాంధ్ర విజన్ 2047, పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని, పెట్టుబడులు, ఉద్యోగాలు, జల్ జీవన్ మిషన్ వంటి అంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వివరించారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. గడచిన 15 రోజులుగా శాసనసభలో ఐదు కోట్లమంది ప్రజల భవిష్యత్తు గురించి చర్చలు చోటు చేసుకున్నాయి. భావితరాల భవిష్యత్ నిర్ణయించేలా ఈ సమావేశాల్లో చర్చలు, నిర్ణయాలు జరిగాయి. విపక్ష పార్టీ సభకు హాజరు కాకుండా ప్రజా సమస్యల్ని వదిలేసినా 5 కోట్ల ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఇక్కడ చర్చించాం. అని సీఎం చంద్రబాబు అన్నారు.

విభజన వల్ల, గత పాలకుల విధ్వంసం వల్ల నష్టపోయిన ఏపీని పునర్నిర్మాణం చేసుకుంటున్నాం . డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ సహకారంతో కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు చేస్తున్నాం.గత ఎన్నికల్లో నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మంది గెలవటం మా అందరిపైనా ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఎన్డీఏ పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ప్రజలకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాం . తీవ్ర అగమ్య గోచరంగా మారిపోయిన రాష్ట్ర భవిష్యత్తును తిరిగి నిర్మించేలా, గట్టెక్కించే బాధ్యత తీసుకున్నాం . రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టాం. ఎన్డీఏ పార్టీలన్నీ పూర్తి సమన్వయంతో వెళ్లబట్టే అనుకున్నది సాధించగలిగాం

ప్రతిపక్షంలో ఉన్న పార్టీ బాధ్యతగా శాసన సభకు రాకుండా తప్పించుకు తిరుగుతోంది. ప్రతిపక్ష హోదా ఇస్తే మాత్రమే శాసనసభకు వస్తామని చెప్పటం ఏమిటి. ప్రజలు ఓట్లు వేయబట్టే అధికారం, ప్రతిపక్ష హోదా వస్తాయి. ఇవన్నీ రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నాయి. ఇవన్నీ తెలికుండా రాజకీయం చేస్తున్నారు. గడచిన 20 నెలల్లో కష్టాలు, సమస్యల్ని అధిగమించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేసి చూపించాం, సీఎం చంద్రబాబు వివరించారు.

విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి సంక్షేమం వైపుగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. గత పాలనలో అన్ని వ్యవస్థలూ ధ్వంసమయ్యాయి. అలాంటి పరిస్థితి నుంచి అన్నిటినీ గాడిన పెట్టాం. 92 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 డీఫంక్ట్ అయిపోయాయి. నిధులు దారిమళ్లించేసారు. ఒక్క జల జీవన్ మిషన్ లో 85 వేల కోట్లు రావాల్సి ఉంటే కేవలం రూ.25 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదనలు పెట్టారు. ఈ పథకాన్ని మొత్తం మార్చేసి 5 ఏళ్ల కాలంలో ఖర్చు చేసింది కేవలం రూ.2500 కోట్లు మాత్రమే మేం అధికారంలోకి వచ్చాక ఈ కార్యక్రమానికి పొడిగింపు కోరాం. దీనిపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందిస్తున్నా ఇంటింటికీ కుళాయి ఇచ్చేలా ఈ జల్ జీవన్ మిషన్ ను ప్రణాళిక చేశాం. ప్రజలకు మెరుగైన సుపరిపాలన ఇచ్చేందుకు నిరంతరం పోరాటం చేశాం, అని ఏపీ సీఎం స్పష్టం చేశారు.

గత పాలకులు ప్రభుత్వ ఆస్తులు కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. ఎమ్మార్వో ఆఫీసు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సర్క్యూట్ హౌస్ లాంటి ఆస్తులు తాకట్టు పెట్టారు 12, 13 శాతాలకు వడ్డీలకు తెచ్చి ప్రభుత్వ ఆర్థిక వనరుల్ని దుర్వినియోగం చేశారు. రూ.43,298 కోట్ల విలువైన అప్పులు రీషెడ్యూలు చేయించాం. తద్వారా రూ.328 కోట్ల మేర ఆదా అవుతుంది

మరో రూ.1 లక్ష కోట్ల మేర అప్పులు కూడా రీషెడ్యూలు చేసేలా చర్యలు తీసుకుంటాం. రూ.1658 కోట్లు ఆర్థికంగా వెసులుబాటు వస్తుంది. ఈ నిధులతో మరో సంక్షేమ పథకం అమలు చేసే అవకాశం ఉంటుంది. పోలవరం ప్రాజెక్టును కూడా వచ్చే ఏడాది జూన్ నాటికి జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా చేపట్టాం, అని సీఎం వివరించారు.

ఒక వ్యక్తి తన స్వార్థంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ధ్వంసం చేసేశారు. గోదావరి పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేసి నీళ్లు ఇస్తాం. ఎక్కడా లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటాం కేంద్ర సహకారంతో అమరావతి రాజధానిని ట్రాక్ లో పెట్టాం, మూడేళ్లలో రాజధానికి ఓ రూపు వస్తుంది. వచ్చే సెషన్‌కు ఎమ్మెల్యేలు, మంత్రులు రాజధానిలోని వారి క్వార్టర్లలో ఉండేలా చర్యలు చేపడుతున్నాం, అని సీఎం తెలిపారు.

# అంగన్ వాడి కేంద్రంలో అన్నప్రాసన

నల్గొండ, మార్చి 6:నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని కమ్మగూడెం అంగన్ వాడి కేంద్రంలో ఈ రోజు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసనం చేయించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సక్రమంగా వినియో గించు కోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విక్టోరియా, గ్రామ మహిళ లు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో హిట్ అండ్ రన్..

## స్కూటీని ఢీకొట్టి పరారైన నిలోఫర్ డాక్టర్

హైదరాబాద్, మార్చి 6:హైదరాబాద్‌లో హిట్ అండ్ రన్ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 2వ తేదీన గాంధీనగర్ పీఎస్ పరిధిలో స్కూటీపై వెళ్తున్న ఓ వ్యక్తిని నిలోఫర్ ఆస్పత్రి మహిళా డాక్టర్ కారుతో ఢీకొట్టి పరారయ్యింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కృష్ణ.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రమాదంపై బాధిత కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ద్వారా వ్యవసాయం, గ్రామీణ పరివర్తనకు ఊతం: పీఎం

న్యూఢిల్లీ, మార్చి 6:"వ్యవసాయం, గ్రామీణ పరివర్తన" అంశంపై పోస్ట్ బడ్జెట్ మూడో వెబినార్‌ను ఉద్దేశించి ఇవాళ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. సాంకేతికత, ఆర్థిక వృద్ధిపై గతంలో జరిగిన సమావేశాలను గుర్తు చేసుకుంటూ, బడ్జెట్ రూపకల్పనలో భాగస్వాములందరూ ఎంతో సహకారాన్ని అందించారని ప్రధానమంత్రి తెలిపారు. "బడ్జెట్ అనంతరం, దేశ సామర్థ్యానికి అనుగుణంగా పూర్తి ప్రయోజనాలను పొందటం ముఖ్యం. ఈ దిశగా మీ సూచనలు, ఈ వెబినార్ ఎంతో కీలకమైనవి" అని ఈ సందర్భంగా శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక అని, దేశ దీర్ఘకాలిక అభివృద్ధికి వ్యూహాత్మక ఆధారమని ప్రధాన మంత్రి అన్నారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' వంటి పథకాలతో పాటు రైతులకు 1.5 రెట్ల రాబడినిచ్చే 'కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)' సంస్కరణల గురించి శ్రీ నరేంద్ర మోదీ తెలియజేశారు. "మా ప్రభుత్వం నిరంతరం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూనే ఉంది" అని శ్రీ నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

విజయవంతంగా సాగుతున్న ప్రస్తుత పథకాల గణాంకాలను వెల్లడిస్తూ, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఇప్పటివరకు 10 కోట్ల మంది రైతులు రూ.4 లక్షల కోట్లకు పైగా నగదును అందుకున్నారని ప్రధానమంత్రి తెలిపారు. 'పీఎం ఫసల్ బీమా యోజన' ద్వారా దాదాపు రూ.2 లక్షల కోట్లకు పైగా బీమా క్లెయిమ్స్ పరిష్కారమయ్యాని చెప్పారు. 75 శాతానికి పైగా సంస్థాగత రుణాల విస్తృతి పెరిగిందని శ్రీ నరేంద్ర మోదీ వెల్లడించారు. "ఇలాంటి అనేక ప్రయత్నాలు రైతులకు నష్ట భయాలను తగ్గించి, కనీస ఆర్థిక భద్రతను కల్పించాయి" అని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాల రికార్డు స్థాయి ఉత్పత్తిని ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ, 21వ శతాబ్దపు రెండో త్రైమాసికం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ రంగానికి నూతన శక్తిని ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ద్వారా పునరుత్తేజిత ప్రయత్నాలు జరిగాయని శ్రీ నరేంద్ర మోదీ తెలిపారు. ఈ వెబినార్ లో జరిగిన చర్చలు బడ్జెట్ నిబంధనలు వేగంగా అమలయ్యేలా చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. "బడ్జెట్ ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో వీలైనంత త్వరగా అమలు చేయటానికి ఈ వెబినార్ లో జరిపే చర్చలు, వచ్చే సూచనలు సహాయపడతాయని నమ్ముతున్నా" అని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

మారుతున్న అంతర్జాతీయ డిమాండ్ ను గుర్తించి, భారతీయ వ్యవసాయాన్ని ఎగుమతులకు అనుగుణంగా మార్చుకోవాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. భారతదేశంలోని వైవిధ్యమైన వాతావారణాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ.. ఉత్పాదకతను పెంచి, ఎగుమతి సామర్థ్యాన్ని బలోపేతం చేయాలని కోరారు. "ఎగుమతులే లక్ష్యంగా వ్యవసాయాన్ని మార్చాలనే అంశంపై ఈ వెబినార్‌లో చర్చ జరగటం అత్యవసరం" అని శ్రీ నరేంద్ర మోదీ తెలిపారు.

లాభదాయక వ్యవసాయంపై దృష్టి సారిస్తూ.. కోకో, జీడిపప్పు, చందనం వంటి వాటిని ప్రాంతాల వారీగా ప్రోత్సహించేందుకు బడ్జెట్ ప్రతిపాదనలను ప్రధాన మంత్రి వివరించారు. ఈశాన్య రాష్ట్రాల్లో అగరు చెట్లు, హిమాలయ రాష్ట్రాల్లో సమశీతోష్ణ పరిస్థితుల్లో పండే నట్స్ వంటి పంటల ప్రోత్సాహానికి బడ్జెట్ ప్రతిపాదనలను కూడా శ్రీ నరేంద్ర మోదీ కీలకంగా ప్రస్తావించారు. ఎగుమతి ఆధారిత ఉత్పత్తి ద్వారా ప్రాసెసింగ్, విలువ జోడింపుతో గ్రామీణ ఉపాధి పెరుగుతుందని ప్రధానమంత్రి తెలిపారు. "లాభదాయక వ్యవసాయాన్ని మనం కలిసికట్టుగా విస్తరిస్తే, అది వ్యవసాయ రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వం గల రంగంగా మారుస్తుంది" అని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

అంతర్జాతీయ గుర్తింపు, నాణ్యతా ప్రమాణాలను అందుకోవటానికి నిపుణులు, పరిశ్రమలు, రైతుల సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. స్థానిక రైతులను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించటానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాల్సిన ప్రాముఖ్యతను తెలియజేశారు. "ఈ అంశాలన్నింటిపై జరిగే చర్చలు ఈ వెబినార్ ప్రాముఖ్యతను మరింత పెంచుతాయి" అని శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

మత్స్య రంగానికి సంబంధించి, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద చేపల ఉత్పత్తిదారు భారత్ అని ప్రధానమంత్రి తెలిపారు. వివిధ జలాశయాలు, చెరువుల ద్వారా మనదేశంలో ప్రస్తుతం సుమారు 4.5 లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి అవుతుండగా.. అదనంగా మరో 20 లక్షల టన్నుల ఉత్పత్తికి అవకాశముందని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. "ఎగుమతుల వృద్ధికి ప్రధాన వేదికగా మత్స్య రంగం మారగలదు" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

నీలి ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవటానికి చేప పిల్లలను పెంచే కేంద్రాలు, వాటికి ఆహారం, రవాణా రంగాల్లో సరికొత్త వాణిజ్య నమూనాల అవసరముందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. మత్స్య శాఖ, స్థానిక వర్గాల మధ్య బలమైన సమన్వయం ఉండాలని ప్రోత్సహించారు. "గ్రామీణ సుసంపన్నతకు అత్యధిక విలువ, అత్యంత ప్రభావం చూపే రంగంగా ఇది మారగలదు. మీరంతా దీనిపై చర్చించాలి" అని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

నేడు భారత్ ప్రపంచంలో అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగానూ, గుడ్ల ఉత్పత్తిలో రెండో స్థానంలోనూ ఉందని ప్రధాన మంత్రి చెప్పారు. మేలుజాతి పశుసంతతిని పెంపొందించడం, రోగ నిరోధకత, శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహణపై దృష్టి సారిస్తూ.. దీన్ని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. పశుసంతతి ఆరోగ్యం అత్యంత కీలకమైన అంశమన్న శ్రీ మోదీ.. "నేను చెప్పిన వన్ ఎర్త్ - వన్ హెల్త్'లో ఈ పశుసంతతి ఆరోగ్యం కూడా అంతర్భాగమే" అన్నారు.

టీకాల ఉత్పత్తిలో దేశ స్వావలంబనను ప్రస్తావిస్తూ.. జాతీయ గోకుల్ మిషన్ కింద సాంకేతికతను విస్తరించామనీ, పశుపోషక రైతులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డులను అందించామనీ ప్రధానమంత్రి వివరించారు. గాలికుంటు వ్యాధి నుంచి పశువులను కాపాడుకునేందుకు ఇప్పటికే 125 కోట్లకు పైగా డోసుల టీకాలు వేసినట్టు తెలిపారు. "ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించడానికి పశుసంవర్ధక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధిని కూడా ప్రారంభించాం" అని ప్రధానమంత్రి తెలిపారు.

నష్ట భయాన్ని తగ్గించుకునేందుకు.. ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా, వివిధ పంటలను పండించాల్సిన అవసరముందని ప్రధానమంత్రి సూచించారు. నూనెగింజలు, పప్పుధాన్యాలు, సేంద్రియ వ్యవసాయ మిషన్ల వంటి కార్యక్రమాలను.. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా కీలక సాధనాలుగా ప్రధానమంత్రి పేర్కొన్నారు. "అందుకే, వివిధ రకాల పంటలను సాగు చేయడంపై మేం దృష్టి సారిస్తున్నాం" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

వ్యవసాయం రాష్ట్రాల పరిధిలోని అంశమని గుర్తు చేశారు. రాష్ట్రాలు తమ బడ్జెటులో ఆ రంగానికి ప్రాధాన్యమిస్తూ బాధ్యతను నెరవేర్చాలని ప్రధానమంత్రి సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రభావం క్షేత్ర స్థాయి వరకు బలంగా ఉండాలంటే.. జిల్లా స్థాయి వరకు బడ్జెట్ అంశాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

వ్యవసాయ రంగంలో సాంకేతికతను అనుసంధానించడంపై ప్రధానమంత్రి విస్తృతంగా మాట్లాడారు. ఇ-నామ్, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల అభివృద్ధిని ఆయన ప్రస్తావించారు. రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు, భూముల డిజిటల్ సర్వే వంటి అంశాలు వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయంలో సాంకేతికతను ఏకీకృతం చేయడంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారిస్తోందని శ్రీ మోదీ ప్రత్యేకంగా పునరుద్ఘాటించారు.

కృత్రిమ మేధ ఆధారిత వేదికలు, డిజిటల్ సర్వేల ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. వ్యవస్థలూ, పారిశ్రామికవేత్తలూ సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. సంప్రదాయ పద్ధతులతో సాంకేతికతను సమర్థంగా మిళితం చేయగల విషయమై సూచనలు అందించాలని ఆయన కోరారు. "ఈ వెబినార్‌లో వచ్చే సూచనలు.. సాంకేతికతను మనం ఏ విధంగా సరైన పద్ధతిలో ఏకీకృతం చేయాలన్న అంశంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని శ్రీ మోదీ చెప్పారు.

పీఎం ఆవాస్ యోజన, పీఎం గ్రామ సడక్ యోజన వంటి పథకాల ద్వారా గ్రామీణ సుసంపన్నతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై స్వయం సహాయక బృందాల ప్రభావాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "గ్రామీణ ప్రాంతాలను సుసంపన్నం చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

'లాఖ్ పతి దీదీ' కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ.. 2029 నాటికి మరో 3 కోట్ల విజయవంతమైన మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే లక్ష్యమని ప్రధానమంత్రి ప్రకటించారు. ఈ లక్ష్యాన్ని వేగంగా చేరుకోవడమెలాగన్న అంశంపై సూచనలు చేయాలని కోరారు. "ఈ లక్ష్యాన్ని ఇంకా వేగంగా సాధించేందుకు మీరిచ్చే సూచనలు కీలకమైనవి" అని ఆయన అన్నారు.

భారీగా నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతోపాటు అగ్రి-ఫిన్‌టెక్, సరఫరా వ్యవస్థల్లో ఆవిష్కరణల అవసరాన్ని ప్రధానమంత్రి ప్రస్తావించారు. గ్రామీణ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు లక్ష్యంగా.. ఈ కీలక రంగాల్లో పెట్టుబడులను పెంచాలని పారిశ్రామికవేత్తలను ఆయన కోరారు. "నేటి విూ మేధోమథనంతో వచ్చే ఆలోచనామృతం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నవోత్తేజాన్నిస్తుందన్న నమ్మకం నాకుంది" అంటూ ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

# సీనియర్ వీడియో జర్నలిస్ట్ దామోదర్ కుటుంబానికి అండగా నిలిచిన కేటీఆర్




హైదరాబాద్, మార్చి 6:సీనియర్ వీడియో జర్నలిస్టు దామోదర్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు దామోదర్ కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కేటీఆర్ తరఫున కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. దామోదర్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబసభ్యులకు చెక్కు అందజేశారు.

హైదరాబాద్‌లోని జీడిమెట్లలో డిసెంబర్ 5వ తేదీన దామోదర్‌కు గుండెపోటు వచ్చింది. అప్పటి నుంచి బీఆర్ఎస్ పార్టీ దామోదర్ కుటుంబానికి అండగా నిలబడింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆస్పత్రికి వెళ్లి దామోదర్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. కానీ దురదృష్టవశాత్తూ చికిత్సకు స్పందించకపోవడంతో దామోదర్ మరణించారు. ఈ విషయం తెలిసిన కేటీఆర్.. అప్పుడే దామోదర్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# పుస్తకాలే అయన ప్రాణం.. పుస్తకాలయాలే ఆయన లోకం...

**పుట్టడం, గిట్టడం సహజం. జీవించినంతలో సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం మానవ ధర్మం.**

పుట్టడం, గిట్టడం సహజం. జీవించినంతలో సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం మానవ ధర్మం. కొంతమంది మాత్రమే తమ జీవితంలో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేసి తమ జీవితాన్నే ఫణంగా పెట్టి మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోతారు . అలాంటి వాటిలో...అయ్యంకి వెంకట రమణయ్య ముఖ్యులు. గ్రంథాలయోద్యమం అనగానే గుర్తుకు వచ్చే పేరు ఆయనదే. "పుస్తకాలే ప్రాణంగా...పుస్తకాలయాలే లోకం"గా జీవించిన వ్యక్తి. గ్రంథాలయోద్యమ పితా మహుడుగా, జీవితాంతం గ్రంథాలయాల అభివృద్ధి కోసం, అద్వితీయంగా, అనన్యంగా, అహర్నిశలూ, బహుముఖ సేవలందించిన గొప్ప వ్యక్తి అయ్యంకి.

అయ్యంకి వెంకట రమణయ్య (1890-1979) గ్రంథాలయోద్యమ కారుడు, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులు, పత్రికా సంపాదకులు. గ్రంథాలయ సర్వస్వము అనే పత్రికను నిర్వహించారు. అయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి సల్పి గ్రంథాలయ పితా మహుడుగా పేరు గాంచారు. ఆయన తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా అనపర్తి నియోజక వర్గంలోని బిక్కవోలు మండంలో గల కొంకుదురు గ్రామంలో 1890 జూలై 24న జన్మించారు. అయన తల్లిదండ్రులు వెంకటరత్నం, మంగమాంబ. తండ్రి వెంకతరత్నం గారు నీటిపారుదల శాఖలో ఉద్యోగి.

1907లోప్రముఖ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు బిపిన్ చంద్రపాల్ రాజమండ్రి లో భారత స్వాతంత్ర్య సమరంలో యువకులు పాల్గొనాలని ఇచ్చిన ఉత్తేజ పూరితమైన ఉపన్యాసాలు విని, చదువుకు స్వస్తి చెప్పి దేశ సేవకు జీవితాన్ని అంకితం చెయ్యటానికి 'రక్షాబంధనం ' కట్టుకొన్నారు.

దేశంలోని పలు సమస్యలకు ముఖ్యకారణం అవిద్య, అజ్ఞానం అని గ్రహించి, అందరినీ విద్యా వంతులుగా, జ్ఞాన వంతులుగా చెయ్యాలని అందుకు గ్రంథాలయాల వ్యాప్తి అవసరమని భావించి ఆ ఉద్యమ వ్యాప్తికి కంకణం కట్టుకొన్నారు.

1910 లో బందరులో "ఆంధ్ర సాహిత్య పత్రిక''ను స్థాపించి, గురజాడ, రాయప్రోలు, శ్రీశ్రీ రచనలను ప్రచురించి, ప్రజలను చైతన్య వంతం చేశారు. 1914లో ప్రథమ ఆంధ్ర రాష్ట్ర గ్రంథ భాండాగార ప్రతినిధుల మహాసభ లను విజయ వాడలో నిర్వహించారు. 1919, నవంబరు-14న, చెన్నైలో తొలి "అఖిల భారత పౌర గ్రంథాల యం" ను స్థాపించి, మొదటి మహా సభను నిర్వహించారు. అలాగే 'గ్రంథాలయ సర్వస్వం' (త్రైమాసిక), 'ఇండియన్ లైబ్రరీ జర్నల్', 'కొరడా', 'ప్రకృతి', 'ది ఇండియన్ నేచురోపతి',' 'సహకారం', 'దివ్యజ్ఞాన దీపిక' వంటి పత్రికలను కూడా నడిపారు. 1911లో విజయవాడలో రామమోహన గ్రంథాలయ స్థాపనకు తోడ్పడ్డాడు. 1914లో విజయ వాడలో ఆంధ్రదేశ గ్రంథ భాండాగార,



మార్చి 7... గ్రంథాలయ పితామహా అయ్యంకి వెంకట రమణయ్య వర్ధంతి

ప్రతినిధుల గ్రంథాలయ మహా సభలు జరిపి భారత దేశంలో తొలిసారిగా గ్రంథాలయ సంఘాన్ని, 1915లో సంఘ పక్షాన గ్రంథాలయ సర్వస్వం పత్రికను స్థాపించడానికి తోడ్పడ్డారు. 1919లో అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘాన్ని స్థాపించి,

1924లో ఆ సంఘం పక్షాన ఇండియన్ లైబ్రరీ జర్నల్ అనే ఆంగ్ల పత్రికను ప్రారంభించారు.

1934-1948 మధ్యకాలంలో గ్రంథాలయ యాత్రలను అపూర్వ మైన స్థాయిలో పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో కార్యదర్శులు నిర్వహించారు. వీరి మూలంగా వందల సంఖ్యలో కొత్త గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. మూసి వేసినవి పునరుద్ధరించ బడ్డాయి. 1920, 1934లలో గ్రంథాలయ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆంధ్రదేశంలోని ప్రతి గ్రామం పర్యటించారు. అయ్యంకి వెంకట రమణయ్య, దేశంలో పూర్తిస్థాయిలో గ్రంథాలయాలను నెలకొల్పిన వ్యక్తిగా పేరు గడించారు.

ఆంధ్రభాషాభివర్ధినీ మండలి, ఆంధ్రపరిషత్తు, కళాపీఠము, దివ్యజ్ఞాన చంద్రికామండలి అనే గ్రంథమాలలను స్థాపించి అనేక ఉత్తమ రచనలను తెలుగు పాఠకులకు అందించారు. గ్రంథాలయోద్యమంలో ఆయన సేవలను గుర్తించి, ఆయన సప్తతి మహోత్సవ సందర్భంగా, గుడివాడలో 'సరస్వతీ సామ్రాజ్య ప్రతిష్ఠాపనాచార్య' బిరుదుతోసత్కరించారు.

**దేశంలోని పలు సమస్యలకు ముఖ్యకారణం అవిద్య, అజ్ఞానం అని గ్రహించి, అందరినీ విద్యా వంతులుగా, జ్ఞాన వంతులుగా చెయ్యాలని అందుకు గ్రంథాలయాల వ్యాప్తి అవసరమని భావించి ఆ ఉద్యమ వ్యాప్తికి కంకణం కట్టుకొన్నారు.**

1919లో అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘాన్ని స్థాపించిన రోజును భారత గ్రంథాలయ సంస్థ గుర్తించి నేషనల్ లైబ్రరీ డే (జాతీయ గ్రంథాలయ వారోత్సవ దినం)"గా దేశమంతటా 1968 నుంచి ప్రతి సంవత్సరం జాతీయ గ్రంథాలయ1968 నుండి, "జరుపుకొను చున్నారు. ఆయన అనేక గ్రంథాలయ యాత్రలను నిర్వహించి, "ప్రజా గ్రంథాలయమే ప్రజల విశ్వవిద్యాలయం" అని చాటి చెప్పారు.

భారత ప్రభుత్వం ఆయన గ్రంథాలయ సేవలకు స్పందించి 1972 లో 'పద్మశ్రీ'తో .గౌరవించింది. గ్రంథాలయ పితామహ, గ్రంథాలయోద్ధారక, గ్రంథాలయ విశారద, సరస్వతీ సామ్రాజ్య ప్రతిష్ఠాపనాచార్య, సరస్వతీ రమారమణ, గ్రంథాలయ విశారద వంటి బిరుదులు అందుకున్నారు. 1977లో ప్రొఫెసర్ కౌలా అంతర్జాతీయ స్వర్ణపతకం పొందారు.

ఆంధ్రవిశ్వ కళాపరిషత్తు గ్రంథాలయ శాస్త్ర పరీక్షలో ఉత్తమ విద్యార్థికి అయన పేరుతో స్వర్ణ పతకం ఇస్తున్నది. 1979లో అయ్యంకి లైబ్రరీ కమిటీ ఏర్పడి ప్రతి సంవత్సరం ఉత్తమ గ్రంథాలయ కార్యకర్తను సత్కరిస్తోంది. ఆయన తండ్రి వెంకట రత్నం అయ్యంకిలో శ్రీ గంగా పర్వత.వర్ధనీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. వెంకట రమణయ్య 1979, మార్చి 7న మరణించారు.



-రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494

## వేములవాడలో భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ




రాజన్న సిరిసిల్ల, మార్చి 6: నేటినిజం ప్రతినిధి): వేములవాడ బద్దిపోచమ్మ వీధిలోని శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో రాజన్న సన్నిధిలో జరిగిన శివకళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు ఆధ్వర్యంలో సుమారు 300 మంది భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ, సభ్యులు యెల్ల పోశెట్టి, కూర దేవయ్య, నక్క వేణు, కుసా హరీష్, బెంద్రం తిరుపతిరెడ్డి, వంగల శ్రీధర్, గంప రాజు, ముద్ర కోలా, లింబాద్రి, మంత్రి రమేష్, వ్యాస్ గణేష్, బొడ్ల రమేష్, దయ్యాల శ్రీనివాస్, గజవాడ శ్రీనివాస్, చాడ రాజేష్, ఎల్ల శ్రీనివాస్, అంకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు స్వల్ప అస్వస్థత

అమరావతి, మార్చి 6: వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి , ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మరోసారి స్వల్ప అస్వస్థత కుగురయ్యారు. ఏపీ శాసన మండలి సమావేశంలో ఆయన మాట్లాడు తుండగా అస్వస్థతకు గురికావడంతో అధికారులు వైద్యులను పిలిపించి ప్రాథమిక చికిత్స చేశారు.

బీపీ హెచ్చు, తగ్గుదల కారణ ంగానే అస్వస్థతకు గురయ్యారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు దృవీకరించారు.

## పాఠశాల పరిశుభ్రతకు బూస్ట్ , నెస్ట్లే ఇండియా పారిశుద్ధ్య సదుపాయాలు

హైదరాబాద్, మార్చి 6:నెస్ట్లే ఇండియా పారిశుద్ధ్య సదుపాయాలను ఏర్పాటు చేయడంతో ఈస్ట్ గోదావరి జిల్లాలో పాఠశాల పరిశుభ్రతకు బూస్ట్; ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేత ప్రారంభంప్రాథమిక పారిశుద్ధ్య సదుపాయాలకు ప్రాప్యతను మెరుగుపరచే ప్రయత్నంలో, నెస్ట్లే ఇండియా ఆంధ్రప్రదేశ్‌లోని ఈస్ట్ గోదావరి జిల్లాలో నాలుగు పాఠశాలల్లో బాలిక విద్యార్థుల కోసం పారిశుద్ధ్య సదుపాయాల (మలమూత్రశాలలు) ఏర్పాటు చేయడంలో సహాయపడింది. ఈ పారిశుద్ధ్య సదుపాయాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవనీయ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ నాలుగు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 15 పారిశుద్ధ్య యూనిట్లు జిల్లాలోని 1550 కంటే ఎక్కువ బాలిక విద్యార్థులపై సానుకూల ప్రభావాన్ని చూపనున్నాయి. 2025-26లో, నెస్ట్లే ఇండియా ఆంధ్రప్రదేశ్‌లోని కనికాడ, తెనాలి, గుంటూరు మరియు ఈస్ట్ గోదావరి జిల్లాల్లో, అలాగే తెలంగాణలోని హైదరాబాద్, కరీంనగర్ హనుమకొండ జిల్లాల్లోని 25 పాఠశాలల్లో మొత్తం 84 పారిశుద్ధ్య సదుపాయాలను ఏర్పాటు చేయడంలో సహాయపడింది. ఈ సదుపాయాలు ఈ జిల్లాల అంతటా 8200 కంటే ఎక్కువ మంది విద్యార్థులపై సానుకూల ప్రభావాన్ని చూపాయి. 2017లో, నెస్ట్లే ఇండియా 11 రాష్ట్రాల్లో ప్రభుత్వ




పాఠశాలల్లో పారిశుద్ధ్య సదుపాయాలు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది మరియు ఇప్పటివరకు 430 సదుపాయాలను ఏర్పాటు చేసి, 1,50,000కు పైగా బాలిక విద్యార్థులకు లాభం చేకూర్చింది.

## అంగరంగా వైభవంగా శివపార్వతుల కళ్యాణం

### - లక్షలాది మంది భక్తుల సందడి

రాజన్న సిరిసిల్ల, మార్చి 6: నేటినిజం (ప్రతినిధి): తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శివకళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహిం చారు. కన్యాదాత దంపతులుగా ఈశ్వర గారి సురేష్, నాగలక్ష్మి, ఆలయ ఈఓ ఎల్ రమాదేవి వారికి పట్టు వస్త్రాలను అందజేశా రు.వేములవాడ మున్సిపాలిటీ తరఫున ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీత బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు త్రాగునీరు, అన్నప్రసాదం వంటి ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా విజయవంతంగా నిర్వహించబడిందని ఆలయ ఈఓ ఎల్ రమాదేవి తెలిపారు. వేడుకలో శివపార్వతులు, జోగినీలు, హిజ్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శివకళ్యాణంకు అన్ని ఏర్పాట్లు- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, మార్చి 6: నేటినిజం (ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శివకళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేడుకల్లో పాల్గొని, కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం దేవాదయ శాఖ అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందనీ, మొట్టమొదటిసారిగా గుడి చెరువు ఆవరణలో పార్కింగ్ ఏరియాలోని శివకళ్యాణం స్టేజ్ మీద స్వామివారి కళ్యాణం జరిగిందన్నారు. సుమారు 70 వేల మంది పైగా భక్తులు స్వామి వారి కళ్యాణం తిలకించారని అన్నారు.

రాజన్న ఆలయాన్ని 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామనీ పేర్కొన్నారు. స్వామి వారి ఆశీస్సులతో లోక కళ్యాణం జరిగి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు.

## మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ



రాజన్న సిరిసిల్ల, మార్చి 6: నేటినిజం (ప్రతినిధి): :వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న శాత్రాజుపల్లెకు చెందిన యువకుడు ఎలవేని ప్రశాంత్ (32) ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ సంఘటన స్థానికంగా విషాదాన్ని సృష్టించింది.ప్రశాంత్ భౌతిక కాయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి నివాళి అర్పించారు. అలాగే, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, రేగుల రాజేశం, నల్ల సతీష్ రెడ్డి, వనపర్తి సురేష్, స్తంబంపల్లి అంజయ్య తదితరులు కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారు మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం లభించాలని ఆకాంక్షించారు.

## పరిశుభ్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల, మార్చి 6: నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వార్డు ప్రజలు, మున్సిపాలిటీ సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, మున్సిపాలిటీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ తూము మధు, వార్డ్ ఆఫీసర్ పర్శురాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు షాబీర్, చొప్పరి భాస్కర్, రేణుక, పరివీన్, పరశురాములు, మున్సిపాలిటీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళను వేధించిన కేసులో వ్యక్తికి ఏడాదిన్నర జైలు

ఖమ్మం, మార్చి 6: మహిళను వేధించిన కేసులో దోషిగా తేలిన వ్యక్తికి న్యాయస్థానం 18 నెలల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది. కేసు వివరాలు. 2019లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు 24 ఏరియాకు చెందిన ఏర్పుల కృష్ణ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అదే ఏరియాలో ఉన్న ఓ మహిళను తరచూ వేధింపులకు గురి చేయడంతో ఆ మహిళ ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి సీఐ వేణు చందర్ కేసు దర్యాప్తు చేసి నివేదికను కోర్టుకు సరెండర్ చేశారు. విచారణలో కృష్ణ దోషిగా తేలడంతో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇల్లెందు జడ్జి డి.చంద్రిక రెడ్డి తీర్పు వెలువరించారు. ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగు అనిల్ కుమార్ ప్రాసిక్యూషన్ తరపున వాదించగా, సిడిఓ సురేశ్, రాఘవయ్య, హెచ్ సి అనంత రాములు సహకరించారు.

## ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రాష్ట్రస్థాయి కరాటే పోటీలు



కరీంనగర్, మార్చి6:(నేటినిజం ప్రతినిధి) ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రాష్ట్రస్థాయి, ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ 2026 ఈ నెల మార్చి, 15వ తేది ఆదివారము స్థానిక ఆల్ఫోర్స్ ఇ- టెక్నో విద్యాసంస్థ కొత్తపల్లి, కరీంనగర్ లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆల్ఫోర్సు విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి చేతుల మీదుగా బ్రోచర్ విడుదల కార్యక్రమాన్ని ఆల్ఫోర్స్ విద్యాసంస్థలో జరిగినట్లు ఒకినావా కరాటే సంస్థల ఛీఫ్ ఇన్స్ట్రక్టర్ కె. వసంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. నరేందర్ రెడ్డి కరాటే ఇన్స్ట్రక్టర్లు వుల్లూరి శ్రీనివాస్, మొయిజుద్దీన్, తిరువతి, రాజశేఖర్, రాకేష్ రెడ్డి, శివగణేశ్ల పాల్గొన్నట్లు టోర్నమెంట్ ఛీఫ్ ఆర్గనైజర్ కె. వసంత్ కుమార్ తెలిపారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.